



# మనం

MANAM

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 14 జూన్ 2026

4 పేజీలు





## తిరుపతి రైల్వే స్టేషన్‌ను సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ తొలి తనిఖీ



తిరుపతి, జూన్ 13 మనం న్యూస్: సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ శనివారం తిరుపతి రైల్వే స్టేషన్‌ను సుదీర్ఘంగా తనిఖీ చేశారు. కొత్తగా ఏర్పాటైన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పడిన అనంతరం, ఈ విభాగంలో ఆయన చేపట్టిన తొలి తనిఖీ ఇదే.విజయవాడ–గూడూరు–తిరుపతి రైల్వే మార్గంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన అనంతరం, తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, ప్రయాణికుల సౌకర్యాల కల్పనపై ఆయన సమీక్ష నిర్వహించారు.ముఖ్యంగా స్టేషన్ పునర్వికాస ప్రాజెక్టు పురోగతిని పరిశీలించిన జనరల్ మేనేజర్, సర్క్యులేటింగ్ ఏరియా, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ప్లాట్‌ఫారాలు, కాంకోర్స్ ప్రాంతం తదితర సౌకర్యాలను తనిఖీ చేశారు. నిర్మాణ పనులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి, పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.నిర్దేశిత గడువులో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం గుంతకల్ రైల్వే డివిజన్ అధికారులు నిర్వహించిన సమగ్ర ప్రజెంటేషన్‌లో కొనసాగుతున్న ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆపరేషనల్ విజయాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై జనరల్ మేనేజర్‌కు వివరించారు.ఈ తనిఖీల సందర్భంగా సౌత్ కోస్ట్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ బీఎస్‌కే రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ ,టెలికాం ఇంజనీర్ ఓబీ సురేష్ కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వినీత్ కుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అంకుష్ గుప్తా, గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా, తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

2లో



### డీఎస్సీపై బహిరంగ చర్చకు

# డుమ్మా కొట్టిన వైసీపీ

### డీఎస్సీ నియామకంపై చర్చకు... టీడీపీ సెంట్రల్ ఆఫీస్ ద్వారా సవాల్ విసిరిన కూటమి

- పూర్తి వివరాలతో చర్చకు వచ్చిన ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, శాప్ చైర్మన్ రవినాయుడు...కూటమి శ్రేణులు
- చర్చకు సిద్ధమంటూ
- ప్రెస్ క్లబ్ వద్ద 2 గంటసేపు ఎదురుచూసిన కూటమి శ్రేణులు
- పత్తాలేని వైసిపీ శ్రేణులు

తిరుపతి ప్రెస్ క్లబ్ మే 13 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామకం లేని ఆరోపణలు చేసిన వైసీపీ నాయకులకు చర్చికి సిద్ధమా అంటూ సవాల్ చేసినా వైసిపి నాయకులు అబాండాలు వేస్తారు తప్ప చర్చకు హాజరు కాలేదని అబద్ధపు ఆరోపణలతో నిరుద్యోగుల్లో ఆందోళన సృష్టిచడం తప్ప....వాస్తవాలపై చర్చకు వచ్చే దమ్ము వైసిపీకు లేదన్న కూటమి నేతలుఅన్నారు డీఎస్సీ మరియు స్పోర్ట్స్ కోటా నియామకాలపై ఈ రోజు ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ మరియు శాప్ చైర్మన్ రవి నాయుడు తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.


ఈ సందర్భంగా కంచెర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ డీఎస్సీ మరియు స్పోర్ట్స్ కోటా నియామకాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలు, రాజకీయ దురుద్దేశపూరితమైనవని స్పష్టం చేశారు. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన 16,347 మంది అభ్యర్థులు మరియు వారి కుటుంబాల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌ను జగన్ ప్రభుత్వం అమలు చేయలేదని, ఉద్యోగాల కోసం సిద్ధమైన వేలాది మంది యువత తీవ్ర నిరాశకు గురయ్యారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించి వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు.స్పోర్ట్స్ కోటా నియామకాల విషయంలో కూడా పూర్తి స్థాయి ధృవీకరణ ప్రక్రియ అనంతరమే ఎంపికలు జరిగాయని, అర్హత కలిగిన అభ్యర్థులకే ఉద్యోగాలు లభించాయని స్పష్టం చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఉంటే ఖాళీ పోస్టులు మిగిలి ఉండేవి కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రతిపక్ష హక్కు అయినప్పటికీ, నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకుని నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కంచెర్ల శ్రీకాంత్ సూచించారు. అనంతరం శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, టీసీఎస్ ఇఒఎన్ సాంకేతిక వ్యవస్థ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రశ్నాపత్రాలను ఎన్క్రిప్టెడ్ విధానంలో భద్రపరిచినట్లు వివరించారు. ప్రతి అభ్యర్థికి వేర్వేరు ప్రశ్నల క్రమం అందేలా రాండమైజేషన్ అమలు చేశామని, బహుళస్థాయి భద్రతా వ్యవస్థల కారణంగా పేపర్ లీకేజీకి ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు.డీఎస్సీ నియామకాలపై వచ్చిన ప్రతి

## కల్కి అవతారంతో అశ్వ వాహనంలో ఊరువేగిన వేణుగోపాలుడు



కార్వేటి నగరం.జూన్.13: కార్వేటినగరం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవ రోజు రాత్రి అశ్వ వాహనంపై కల్కి అవతారం లో భక్తులను కటాక్షించిన స్వామివారు..

## యోగాతో ఆరోగ్యకరమైన జీవనం సాధ్యం.



- యోగా పోటీలకు విశేష స్పందన.
- కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి .

యోగాతో ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం కచ్చపి ఆడిటోరియం లో నిర్వహించిన యోగా పోటీలకు విశేష స్పందన లభించింది. యోగాంధ్ర -2026 లో భాగంగా శనివారం కచ్చపి ఆడిటోరియంలో పలు విభాగాల్లో పోటీలను నిర్వహించిన పోటీలను డిప్యూటీ కమిషనర్ అమరయ్య తో కలసి కమిషనర్ పరిశీలించారు. పలువురు యోగా గురువులు జడ్జిలుగా పాల్గొని యోగాలో ప్రతిభ కనపరిచిన వారిమి గుర్తించడం జరిగిందని తెలిపారు. జూనియర్స్, యంగర్స్, సీనియర్స్ మూడు కేటగిరిలుగా యోగా పోటీలు నిర్వహించామని తెలిపారు. వార్డు స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపుతామని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిస్తే రాష్ట్ర స్థాయిలో పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే లక్ష్యంతో ఈ యోగా పోటీలను నిర్వహిస్తున్నామని తెలుపారు. ఈ యోగా పోటీల్లో నగరపాలక సంస్థ రెవిన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, యోగా గురువులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి

# బూత్ లెవల్ ఏజెంట్లు సహకరించాలి

- నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి (ERO) శారదా దేవి.






167-తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలోని బూత్ లెవల్ ఏజెంట్లందరూ పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి (ERO) శారదా దేవి గారు కోరారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026'లో భాగంగా, గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లతో శనివారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో అవగాహన సదస్సు (ఓరియంటేషన్ వర్క్‌షాప్) నిర్వహించారు.

ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) అంటే ఏమిటి, దాని ఆవశ్యకత, ఉద్దేశం మరియు అందులోని వివిధ ప్రక్రియలను క్షుణ్ణంగా వివరించారు. అలాగే, ప్రస్తుతం జరుగుతున్న ఎలక్టార్ మ్యాపింగ్, ఎస్.ఐ.ఆర్ (SIR) షెడ్యూల్, ఎన్యూమరేషన్ (గణన) దశతో పాటు, ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్ల కీలక పాత్ర గురించి అవగాహన కల్పించారు. వంద శాతం పారదర్శకమైన, స్వచ్ఛమైన తుది ఓటర్ల జాబితా తయారీకి ఏజెంట్లందరూ తమ వంతు సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అన్నీ రాజకీయ పార్టీలు తమకు సంబందించిన బూత్ లెవల్ ఏజెంట్ల యొక్క నియామకమును నిర్ధేశించిన ఫార్మాట్ నందు ఆఫీసుకు రెండు రోజులలో సమర్పించాలని కోరడమైనది. ఎనుమేరేషన్ ఫారం నందు ప్రస్తుత ఓటరు యొక్క లేటెస్ట్ పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటో సేకరించి BLO లకు అందజేయాలని కోరారు. అనంతరం బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) పై వ్యక్తం చేసిన పలు సందేహాలు, అనుమానాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో సహాయ ఓటర్ల నమోదు అధికారులు (AERO) అమరయ్య, వి.సురేష్ బాబు, ఎన్నికల ఉప తహాశీల్దార్ సుధాకర్ నాయక్ మరియు అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## తిరుమలలో కిక్కిరిసిన భక్తుల రద్దీ



- గోగర్భం డ్యామ్ వరకు క్యులలో భక్తులు
- శనివారం మధ్యాహ్నం 12 గంటలకు క్యూలలోకి భక్తుల అనుమతి నిలిపివేత

తిరుమల, జూన్ 13, మనం న్యూస్:తిరుమల కొండలు గోవింద నామస్మరణతో మారుమోగుతున్నాయి.వేసవి సెలవులు ముగుస్తుండటం,వారంతపు సెలవులు కావడంతో. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు కొండకు తరలి వస్తున్నారు.దీంతో తిరుమల కొండపై భక్తజన సందోహం కనిపిస్తోంది. టోకెన్లు లేకుండా స్వామివారి ఉచిత దర్శనానికి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్నీ నిండిపోగా.శిలాతోరణం వరకూ క్యూ లైన్లో భక్తులు వేచి ఉన్నారు. భక్తుల రద్దీ అంతకంతకూ పెరిగే అవకాశం ఉంది. దర్శనం విషయంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది టిటిడి.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో టిటిడి అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.ఉదయం 8 గంటల్లోపు క్యూ లైన్లో ఉన్న భక్తులకు శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు తెలిపారు.సర్వదర్శనం, దివ్యదర్శనం టోకెన్లు ఉన్న భక్తులకు 10-15 గంటల సమయం, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లు ఉన్న భక్తులకు 8-10 గంటల్లో స్వామివారి దర్శనం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం స్వామివారిని 74,636 మంది భక్తులు దర్శించుకోగా.. 43084 మంది భక్తులు స్వామివారికి తలనీలాల మొక్కులు చెల్లించుకున్నారు.సుమారు 4.21 లక్షల లడ్డులు భక్తులు కొనుగోలు చేస్తారని,3.18 లక్షల మంది శ్రీవారి అన్నప్రసాద అందించినట్లు,భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.64 కోట్లు సమకూరినట్లు టీటీడీ తెలిపింది.

### జూన్ 25 నుండి జూలై 3 వరకు వైభవంగా

### శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

2లో

### 23 లక్షల కోట్ల రూపాయల

## పెట్టుబడులు ఏమైంది?

- కాణిపాకం దేవస్థానం ఉద్యోగాల్లో దళితులకు ప్రాధాన్యత కల్పించాలి:
- కేంద్ర మాజీ మంత్రి, చింతామోహన్



కాణిపాకం జూన్13 మనం న్యూస్:బిజెపి, ఓటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంట్లో ఆర్థిక సంక్షోభం కనిపిస్తోందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ అన్నారు. శనివారం ఐరాల మండలం కాణిపాకం ఎస్సీ కాలనీలో ఆయన పర్యటించారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు, జగన్ ప్రభుత్వ పాలనలో తాము ఎదుర్కొంటున్న కష్టాలను గ్రామస్తులు చింతా మోహన్ కు వివరించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మీడియాతో మాట్లాడారు. గత 12 ఏళ్ల బిజెపి పాలనలో ప్రజలకు జరిగిన మేలు శూన్యమన్నారు. ప్రతి ఇంట్లో ఆర్థిక సంక్షోభం కపిస్తోందన్నారు. కనీసం వంద రూపాయలు కూడా లేకుండా దళితులు జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాణిపాకం ఎస్సీ కాలనీలో దళితుల జీవితాలు చాలా కఠినంగా ఉన్నదన్నారు. ఎస్సీ కాలనీ నుంచి రాయి విసిరేసేంత దూరంలో ఆలయం ఉందన్నారు. కాణిపాకం ఎస్సీ కాలనీలో

2లో

### కువైట్లో ఘనంగా

## నారా లోకేష్ యువసేన లోగో ఆవిష్కరణ



కలికిరి జూన్ 13 మనం న్యూస్ :ఇటీవల ఎన్.ఆర్.ఐ టీడీపీ శ్రేణులు, టీడీపీ అభిమానులు, బాలక్రిష్ణ అభిమానులు సంయుక్తంగా కువైట్ దేశం లో నారా లోకేష్ యువ సేన సంఘం స్థాపించారు. ఆ సంఘం యొక్క లోగో ఆవిష్కరణ కార్యక్రమం కువైట్ లోని మాల్యా లో శనివారం షేక్ జిలాని భాషా, శ్రీహరి నాయుడు మరియు రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాలేపాటి సురేష్ బాబు నాయుడు, ప్రవాసాంధ్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దిన ఈశ్వర్ నాయుడు, ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షులు విచ్చేసి తమ చేతుల మీదుగా సంఘం లోగోను ఆవిష్కరించారు. ఇటీవల ప్రమాదానికి గుర్రై చేతికి శస్త్రచికిత్స చేయించుకున్న ఒక కార్మికునికి ఎన్ఆర్ఐ టీడీపీ మరియు నారా లోకేష్ యువసేన తరపున రూ.15,000 (50 kd ) ఆర్థిక సహాయం అందించారు. అనంతరం నటసింహం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టి నందమూరి బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద ఎత్తున జై బాలయ్య, జై జై బాలయ్య అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, తండ్రి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మామయ్య నందమూరి

2లో

మనం

ఆదివారం 14 జూన్ 2026

## డీఎస్సీపై బహిరంగ చర్చకు డుమ్మా కొట్టిన వైసిపీ

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరానికి అధికారులు, శాఖాధిపతులు మరియు ప్రభుత్వం ఇప్పటికే ఆధారాలతో సమాధానాలు ఇచ్చినప్పటికీ, వైసీపీ నేతలు మళ్లీ అదే ఆరోపణలు చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. తిరుపతిలో నిర్వహించిన బహిరంగ సవాల్‌కు వైసీపీ ప్రతినిధులు హాజరుకాకపోవడం వారి ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని నిరూపించిందన్నారు.డీఎస్సీ పరీక్షలో ర్యాంక్ సాధించిన నవీన్ అనే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి విషయంలో జరుగుతున్న ప్రచారాన్ని కూడా వారు ఖండించారు. ఆయన సర్టిఫికెట్ వెరిఫికేషన్, తదుపరి ఎంపిక ప్రక్రియలకు హాజరు కాలేదని, కేవలం ర్యాంక్ రావడం మాత్రమే ఉద్యోగానికి అర్హత కాదని స్పష్టం చేశారు.స్పోర్ట్స్ కోటా నియామకాలు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరిగాయని తెలిపారు. అన్ని దరఖాస్తులు డిజిటల్ రూపంలో స్వీకరించబడ్డాయని, సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయబడ్డాయని చెప్పారు. నిపుణుల కమిటీ అర్హతలను పరిశీలించిన అనంతరమే ఎంపికలు జరిగాయని పేర్కొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఎటువంటి క్రీడా సర్టిఫికెట్లు జారీ చేయదని, గుర్తింపు పొందిన సంఘాలు, ఫెడరేషన్లు, విశ్వవిద్యాలయాలు మాత్రమే వాటిని జారీ చేస్తాయని స్పష్టం చేశారు. బ్రిడ్జ్ గేమ్‌ను పేకాటగా చిత్రీకరించడం బాధాకరమని పేర్కొంటూ, బ్రిడ్జ్‌కు భారత ప్రభుత్వం మరియు అంతర్జాతీయ క్రీడా సంస్థల గుర్తింపు ఉందని తెలిపారు. ఆసియా స్థాయి పోటీల్లో కూడా ఈ క్రీడకు ప్రాతినిధ్యం ఉందని వివరించారు.గోల్డ్ మెడలిస్ట్ దుగ్గయ్యకు ఉద్యోగం రాలేదన్న ఆరోపణలపై స్పందిస్తూ, ఆయన తన అత్యున్నత అర్హతకు సంబంధించిన సరైన సర్టిఫికెట్‌ను దరఖాస్తులో అప్‌లోడ్ చేయలేదని తెలిపారు. నియామక నిబంధనల ప్రకారం అభ్యర్థి సమర్పించిన ధ్రువపత్రాల ఆధారంగానే అర్హత నిర్ణయించబడుతుందని చెప్పారు.స్పోర్ట్స్ కోటా నియామకాల విషయంలో పూర్తి స్థాయి ధృవీకరణ ప్రక్రియ అనంతరమే ఎంపికలు జరిగాయని, అర్హత కలిగిన అభ్యర్థులకే ఉద్యోగాలు లభించాయని స్పష్టం చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఉంటే ఖాళీ పోస్టులు మిగిలి ఉండేవి కాదని పేర్కొన్నారు.ఉద్యోగాలు సాధించిన 16 వేల మందికి పైగా ఉపాధ్యాయులపై డబ్బులు ఇచ్చి ఉద్యోగాలు పొందారనే ఆరోపణలు చేయడం తీవ్ర అన్యాయమని, పేద కుటుంబాల నుంచి వచ్చి కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన యువతను అవమానించడం తగదని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు డీఎస్సీ నిర్వహిస్తుందని, ఖాళీ పోస్టులను దశలవారీగా భర్తీ చేస్తుందని తెలిపారు. పరిశ్రమల ద్వారా లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలను మరింత విస్తరిస్తామని చెప్పారు.డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా అంశాలపై అన్ని ఆధారాలు, పత్రాలతో బహిరంగ చర్చకు రావాలని వైసీపీ నాయకులను మరోసారి ఆహ్వానించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలను మరియు నిరుద్యోగ యువతను రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టే ప్రయత్నాలు విరమించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రతిపక్ష హక్కు అయినప్పటికీ, నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే బదులు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సూచించారు. డీఎస్సీ మరియు స్పోర్ట్స్ కోటా నియామకాలు పూర్తిగా పారదర్శకంగా జరిగాయని, ప్రభుత్వం ఉద్యోగార్థులకు అండగా నిలుస్తుందని వారు స్పష్టం చేశారు.

## 23 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఏమైంది?

(మొదటి పేజీ తరువాయి)

దళితులు ఆలయంలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ద్వారా చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. వయో పరిమితి విధించి, విధుల నుంచి తొలగించడం దారుణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఎస్సీ ఎస్టీ ఓబీసీ కార్పొరేషన్లను చంద్రబాబు, జగన్ప్రభుత్వాలుమూసేసిందన్నారు. వాటిని తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కూటమి రెండేళ్ల పాలన అభివృద్ధిపై తిరుపతిలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి పెట్టారని, వృధా ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. 23 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెచ్చామని ముఖ్యమంత్రి అంటున్నారని, శ్రీకాకుళం నుంచి, చిత్తూరు వరకు ఏ జిల్లాలో తిరిగిన అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కుప్పం, పులివెందులకు నీళ్లు ఇచ్చానని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత జిల్లా చిత్తూరు జిల్లాకు చారుడు నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. 19 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పదవి కాలం పూర్తి చేయబోతున్న చంద్రబాబు నాయుడు మన రాష్ట్రానికి చేసిన ఏమిటో చెప్పాలని నిలదీశారు. 11 ఏళ్లు వైయస్ కుటుంబం, 19 ఏళ్ళు నారాకుటుంబంపరిపాలించిందన్నారు. 30 ఏళ్ల పాటు నారా, వైయస్ కుటుంబాలు ముఖ్యమంత్రి పదవులను అనుభవించి, కోటీశ్వరులు అయ్యారు. బాగుపడ్డారు.గ్యాస్ ధర పెరిగింది, ఎరువులు ధరలు పెరిగింది, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగింది. బియ్యం ధర పెరిగింది, మందుల ధరలు పెరిగింది, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగింది. కానీ సామాన్యుల జీవితాల్లో మార్పు రాలేదన్నారు.

## కువైట్లో ఘనంగా నారా లోకేష్ యువసేన లోగో ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

బాలకృష్ణ ల ఆశయాలకు అనుగుణంగా వారి కీర్తి ని నిలబెడుతూ యువనేత గా సమాజ సేవలో ముందుకు సాగుతూ పేద ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కొరకు ముందుకు సాగుతున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభిమానులుగా సమాజ సేవలో పాలు పంచుకునేందుకు ఒక వేదిక కొరకు నారా లోకేష్ యువసేన ను ప్రారంభించడం జరిగిందన్నారు. కువైట్ లో తెలుగుదేశం పార్టీ ని బలోపేతం చేసి భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు అండగా నిలవడానికి నారా లోకేష్ యువసేన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. సంఘం బలోపేతం కొరకు తెలుగు ప్రజల సహకారం, ఆశీస్సులతో ముందుకెళామని అన్నారు. ఈ కార్యక్రమం ముందుండి విజయవంతంగా నిర్వహించిన "ప్రజలకోసం ఖాదరూన్ " కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి నాయకత్వం, సహకారం మరియు మార్గదర్శకత్వం ఈ కార్యక్రమం విజయానికి ఎంతో దోహదపడ్డాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రవికుమార్ (ఒ.ప్రా)రమేష్ సురేష్ శివ సుధాకర్ కోటయ్య శివ శ్రీనివాసులు నందా చిన్న శంకర గోపాల్ మణికంత శివశంకర్ ముబారక్ శివయ్య ఈశ్వరయ్యకే టీ ర్ 220 యూట్యూబర్ మహమ్మద్ అలీ. హనీఫ్. అహమ్మద్ పాల్గొన్నారు. మానవత్వానికి చిరునామా డాక్టర్ మునుస్వామి.


## సంతాప సభలో కొనియాడిన నేతలు




తిరుపతి జూన్ 13 మనం న్యూస్;స్విమ్స్ ఆసుపత్రి రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మునుస్వామి గారి సంతాప సభ నేడు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో టెంకాయలు దామోదర్ అధ్యక్షతన జరిగింది. సంతాప సభలో పలువురు రాజకీయ పార్టీ నేతలు, ప్రముఖులు టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నదియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి, ఆర్ పి ఐ దక్షిణాది దేశాల నేత అంజయ్య, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి హరికృష్ణ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, స్విమ్స్ సీనియర్ డాక్టర్ శివశంకర్, శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ.. డాక్టర్ మునుస్వామి మరణాన్నిజీర్ణించుకోలేకపోతున్నామని, ఆయన చేసిన సేవలు వల్ల ఎంతో మంది ప్రాణాలతో బయటపడ్డారని కొనియాడారు. నిత్యం డబ్బు కన్నా సేవే ముఖ్యమనే భావజాలంతో తమ వృత్తిని కొనసాగించాడని పేర్కొన్నారు. ఆయన మరణం తీరని లోటు అని అన్నారు. ఒక ప్రజా వైద్యుడిగా ఆయన చేసిన సేవలు ప్రజల్లో నిలిచిపోయాయని అన్నారు. స్విమ్స్ ఆసుపత్రికి కీర్తి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. డాక్టర్ మునుస్వామి తో ఉన్న అనుబంధాన్ని మాట్లాడిన నేతలు పంచుకున్నారు. అతని కుమారుడు కూడా మునుస్వామి డాక్టర్ అడుగుజాడల్లో నడిచి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు టి. సుబ్రమణ్యం,ఎస్ .జయ చంద్ర, యుటీఎఫ్ నాయకులు పద్మజ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి,సిఐటియు నేతలు ఆర్ లక్ష్మి, పి బుజ్జి,బాలాజీ, సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, మునుస్వామి గారి కుమారుడు, రామచంద్ర యాదవ్, లక్ష్మయ్య యాదవ్, రెడ్డప్ప, గంగులప్పా, సిపిఐ నాయకులు ఎం.డి రవి, తదితరులు పాల్గొన్నారు

# ఆటో చార్జీలు పెంచక తప్పదు.

- పట్టణ ప్రజలు అర్థం చేసుకోవాలి.



బోదేశా వల్లి, పీలేరు జూన్ 13 మనంన్యూస్: ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ సమావేశం ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు రత్నకుమార్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బోదేశావల్లి ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఎంసి డైరెక్టర్ పీలేరు ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు పురం రామ్మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరల వల్ల ఆటో చార్జీలు కూడా విధి లేని పరిస్థితుల్లో బిస్మిల్లా ఆటో యూనియన్ నాయకులు బోదేశావల్లి కోరిక మేరకు పీలేరు పట్టణంలో ఆటో చార్జీలు పెంచడం జరిగిందని. పట్టణప్రజలు పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలని అన్నారు. బోధిశావల్లి మాట్లాడుతూ పీలేరు పట్టణంలో ఆటో యూనియన్ నాయకులు అందరూ ఐకమత్యంగా ఉండి తప్పనిసరిగా ఆటోచోదకులు యూనిఫామ్, ఆటో పోలీస్ నెంబర్ కలిగిన స్టిక్కర్ కచ్చితంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పెట్రోల్ డీజిల్ పెరగడం వలన గత్యంతరం లేక ఆటో చార్జీలను పెంచుతున్నామని పట్టణ ప్రజలు అర్థం చేసుకోవాలని ఆటో చోదకులకు ప్రభుత్వం నుంచిరావలసిన కనీస సౌకర్యాల పథకాల గురించి ఐ ఎన్ టి యు సి తరపున ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. ఈ సందర్భంగా అతిథుల నుండి పీలేరు పట్టణ ఉపాధ్యక్షులుగా కార్యదర్శులుగా నియామక పత్రాలను అందజేశారు. ఐఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం నరసింహ ప్రసాద్ నియామక పత్రాన్ని రత్న కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఐ ఎన్ టి యు సి తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ గా పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్ఈఓ గా పనిచేసే ఎం నరసింహ ప్రసాద్ ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రత్న కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని పీలేరులో ఆటో యూనియన్ నాయకుల సమావేశంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలు నిస్వార్ధంగా త్రికరణ శుద్ధిగా పనిచేస్తానని నా పరిధిలోకి వచ్చిన ఎలాంటి సమస్య అయినా ఐ ఎన్ టి యు సి తరపున మూడు జిల్లాల్లో సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తానని నాకు ఈ బాధ్యత అప్పగించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు కి చెందిన బిస్మిల్లా ఆటో యూనియన్ నాయకులు ఆటోచోదకులు అధిక సంఖ్యలో పాల్గొని నరసింహ ప్రసాద్కు ప్రశంసలు తెలియజేశారు.

# కమ్మపల్లి ప్రభుత్వ ఇంటి జాగాలను కాపాడండి...!


- జనసేన నేత ఎన్. ఆర్. ఐ వాసు
- తాశీల్దార్ భాను ప్రసాద్ కు వినతి పత్రాన్ని సమర్పించిన గ్రామస్తులు
- సమగ్ర దర్యాప్తుకు ఆదేశించిన తహాశీల్దార్



చిన్నగొట్టిగల్లు జూన్ 13 మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండలం,తిప్పిరెడ్డిగారి పల్లి పంచాయతీ ,కమ్మపల్లికి చెందిన గ్రామ కంఠంలో ఉన్న ప్రభుత్వ భూమిని,అర్హులు కోసం కేటాయించిన ఇంటి స్థలాలను కాపాడాలని జనసేన నేత ఎన్. ఆర్.ఐ వాసు మండల తాశీల్దార్ భాను ప్రసాద్ ను కోరారు. కమ్మపల్లి సర్వేనెంబర్ 76 లో ఉన్న గ్రామ కంఠం భూమిని 2004లో గృహ స్థలాల కోసం లే అవుట్ ల ను ఏర్పాటు చేయబడి,అంతర్గత రహదారులు, ఇతర అభివృద్ధి పనులు కోసం గ్రామ పంచాయతీ నిధులు నుండి సుమారు 2 లక్షల రూపాయలు వరకు ఖర్చు చేసినట్లుగా తెలిపారు. అయితే ఆ భూమిని స్థానికుడైన రాజగోపాల్ నాయుడు అతని భార్య జయలక్ష్మి లు అర్హులైన పేదవారికోసం కేటాయించబడిన ఇంటి స్థలాలను అక్రమంగా ఆక్రమించడమే కాకుండా లేఅవుట్ల సరిహద్దులను చెరిపి వేస్తూ, అంతర్గత రహదారులను ధ్వంసం చేసి భూమి చుట్టూ కంచె వేసినట్లు తెలిపారు. వీరి భారీ నుంచి గ్రామ కంఠం భూమిని కాపాడి అర్హులైన పేదవారికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ గ్రామస్తులు తాశీల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే స్పందించిన తాశీల్దార్ భాను ప్రసాద్ సమగ్ర దర్యాప్తు కోసం రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అర్హులైన వారికి ఇంటి పట్టాలను మంజూరు చేసి తగు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో బీజేపీ చిన్నగొట్టిగల్లు మండలాధ్యక్షుడు కిషోర్ కుమార్ మాట్లాడుతూ గ్రామ కంఠం భూములను పేదల ఇంటి స్థలాలకే కేటాయించాలని కోరారు. ఇలాంటి ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని రెవిన్యూ సిబ్బందిని కోరారు. చంద్రగిరి మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ మాట్లాడుతూ కమ్మపల్లి గ్రామ కంఠం భూమిని ఇంటి స్థలాలుగా ఆక్రమించిన ఆక్రమణదారుడు సుమారు 30 లక్షల వరకు అమ్ముకొంటూ సొమ్ము చేసుకుని , దర్జాగా తిరుగుతూ,నాయకుడిగా చలామణి అవుతున్నాడని ఆరోపించారు. అర్హులైన పేదవారికి ఇంటి స్థలాలను మంజూరు చేసేంతవరకు పేద వారికి అండగా ఉంటామని తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షుడు దూది జస్వంత్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం అవసరమయ్యే గ్రామకంఠం భూములను అన్యాక్రాంతం కాకుండా పేదలకు కేటాయించాలని కోరారు.

# జూన్ 25 నుండి జూలై 3 వరకు వైభవంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

- అప్పలాయగుంటలో భక్తి వైభవానికి సిద్ధమైన దివ్య ఉత్సవాలు



తిరుపతి(టిటిడి),జూన్ 13, మనం న్యూస్:అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది జూన్ 25 నుండి జూలై 3వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ముందుగా జూన్ 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, జూన్ 24న సాయంత్రం అంకురార్పణ ఘనంగా జరగనున్నాయి. వాహనసేవల్లో భక్తులకు దివ్య దర్శన భాగ్యంబ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామివారు వివిధ దివ్య వాహనాలపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

**వాహనసేవల విశేషాలు**

జూన్ 25 – ధ్వజారోహణం, పెద్దశేష వాహనంజూన్ 26 – చిన్నశేష వాహనం, హంస వాహనంజూన్ 27 – సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనంజూన్ 28 – కల్పవృక్ష వాహనం, కల్యాణోత్సవం, సర్వభూపాల వాహనంజూన్ 29 – మోహినీ అవతారం, గరుడ వాహనంజూన్ 30 – హనుమంత వాహనం, గజ వాహనంజూలై 1 – సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనంజూలై 2 – రథోత్సవం, అశ్వవాహనంజూలై 3 – చక్రస్నానం, ధ్వజావరోహణంజూన్ 28న స్వామివారి కల్యాణోత్సవంజూన్ 28వ తేదీ సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించనున్నారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక అప్పం బహుమానంగా అందజేయనున్నారు.ఆకట్టుకునేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీ మ్యూజిక్ కళాశాలల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక ప్రసంగాలు, భక్తి సంగీత కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, భజనలు, కోలాటాలు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తనున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని టిటిడి కోరుతోంది.

# రీ కరెక్షన్‌తో వెలుగులోకి వచ్చిన రాష్ట్ర ర్యాంకర్..!!

- మూల్యాంకనంలో పొరపాటు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ప్రతిభ
- 600కు 594 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన మహమ్మద్ ఫారూక్



మదనపల్లి రూరల్, జూన్ 13, మనం న్యూస్ :కష్టానికి ఫలితం ఆలస్యంగా వచ్చినా.. ప్రతిభను ఎవరూ అణచలేరని నిరూపించిన విద్యార్థి దుగ్గనపల్లి మహమ్మద్ ఫారూక్. ఏడాది పొడవునా కష్టపడి చదివి, పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన అతనికి తొలి ఫలితాలు మాత్రం తీవ్ర నిరాశను మిగిల్చాయి. కానీ తనపై ఉన్న నమ్మకాన్ని కోల్పోకుండా, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో రీ కరెక్షన్‌కు వెళ్లాడు. చివరకు నిజం గెలిచింది.. న్యాయం జరిగింది.. దాగి ఉన్న ప్రతిభ రాష్ట్రం ముందుకు వచ్చింది. కురబలకోట మండలానికి చెందిన చిన్నమండ్యం మహబూబ్ బాషా కుమారుడు మహమ్మద్ ఫారూక్ పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. అయితే మొదట విడుదలైన ఫలితాల్లో అతనికి 600 మార్కులకు గాను 585 మార్కులు మాత్రమే రావడంతో కుటుంబ సభ్యులు ఆశ్చర్యానికి గురయ్యారు. తన కుమారుడు పరీక్షలు ఎంతో బాగా రాశాడనే నమ్మకంతో రీ కరెక్షన్‌కు దరఖాస్తు చేశారు.ఆ నిర్ణయమే ఫారూక్ జీవితంలో కీలక మలుపు తీసుకొచ్చింది. రీ కరెక్షన్ అనంతరం సోషల్ స్టడీస్‌లో 8 మార్కులు, గణితంలో 1 మార్కు పెరిగి మొత్తం 9 మార్కులు అదనంగా వచ్చాయి. దీంతో అతని మొత్తం మార్కులు 594కు చేరుకున్నాయి. ఈ మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాల్గవ ర్యాంకర్‌గా నిలిచినట్లు విద్యావేత్తలు పేర్కొంటున్నారు.ఫారూక్ ప్రతిభను పరిశీలిస్తే తెలుగు, గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించాడు. హిందీ, ఇంగ్లీష్‌లలో 99 చొప్పున, సోషల్ స్టడీస్‌లో 96 మార్కులు సాధించి మొత్తం 600కు 594 మార్కులతో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు.విద్యావేత్తల అభిప్రాయం ప్రకారం కురబలకోట మండల చరిత్రలో పదో తరగతిలో ఇంతటి అత్యుత్తమ మార్కులు సాధించిన తొలి విద్యార్థి ఫారూకే. ఈ మార్కులు మొదటి ఫలితాల్లోనే వచ్చి ఉంటే రాష్ట్ర స్థాయిలో మరింత గుర్తింపు, ప్రోత్సాహకాలు, ప్రత్యేక అవకాశాలు అతని సొంతమయ్యేవని వారు పేర్కొంటున్నారు.ఈ ఘటన మూల్యాంకన వ్యవస్థలో జరిగే చిన్న పొరపాటు కూడా విద్యార్థి భవిష్యత్తుపై ఎంతటి ప్రభావం చూపుతుందో స్పష్టం చేసింది. ఒక విద్యార్థి కలలు, ఆశయాలు, కృషి కొన్ని మార్కుల తేడాతో మసకబారే ప్రమాదం ఉందనే విషయాన్ని ఈ సంఘటన గుర్తు చేసింది.తనకు న్యాయం జరిగినందుకు ఆనందం వ్యక్తం చేసిన మహమ్మద్ ఫారూక్ మాట్లాడుతూ, "ఆలస్యమైనా నా నిజమైన మార్కులు రావడం చాలా సంతోషంగా ఉంది. నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే నాకు బలం. భవిష్యత్తులో ఎంపీసీ చదివి ఉన్నత లక్ష్యాలను సాధిస్తాను" అని

# ప్రసూతి ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స



తిరుపతి, జూన్ 13, మనం న్యూస్:ఎస్ వి వైద్య కళాశాల, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవి, ఆధ్వర్యంలో 30×25×30 సెం.మీ. భారీ అండాశయ కణితిని విజయవంతంగా తొలగించారు. ప్రసూతి ప్రభుత్వ ఆసుపత్రి, మరో అరుదైన మరియు క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. పుత్తూరుకు చెందిన శ్రీమతి పాపమ్మ (భర్త: మణి) పొత్తికడుపు విపరీతంగా ఉబ్బడం, అసౌకర్యం వంటి లక్షణాలతో ఆసుపత్రిని ఆశ్రయించగా, పరీక్షల్లో ఆమెకు 30×25×30 సెం.మీ. పరిమాణంలో ఉన్న భారీ "సీరస్ సిస్టాడెనోమా" ఉన్నట్లు నిర్ధారణ అయింది.ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు ప్రసూతి-స్త్రీరోగ విభాగాధిపతి డా. ప్రమీలాదేవి, విజయవంతంగా నిర్వహించారు.శస్త్రచికిత్సలో అసోసియేట్ ప్రొఫెసర్ డా. భువనేశ్వరి , అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. బాలాజీ మరియు డా. దీప కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వైద్య విద్య, పరిశోధన, ప్రజారోగ్య సేవలలో రాష్ట్రవ్యాప్తంగా విశిష్ట సేవలు అందిస్తున్నాయని, అత్యాధునిక వైద్య సదుపాయాలు మరియు నిపుణులైన వైద్య బృందంతో క్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవలను అందిస్తున్నామని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు ప్రసూతి-స్త్రీరోగ విభాగాధిపతి డా. ప్రమీలాదేవి తెలిపారు.ఈ సందర్భంగా అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు, మాట్లాడుతూ ఈ అరుదైన శాస్త్ర చికిత్స చేసిన బృందాన్ని అభినందించారు, ఇలాంటి శాస్త్ర చికిత్సలు పేద రోగులకు మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను పేద రోగులకు మనం అందించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ప్రైవేట్ ఆస్పత్రులలో నిర్వహిస్తే లక్షలాది రూపాయలు ఖర్చు అయే ఈ అరుదైన శస్త్ర చికిత్సను ప్రభుత్వ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితం గా నిర్వహించడం జరిగింది అని తెలిపారు.

# మనం





## టీటీడీకి ట్రక్కు విరాళం

తిరుమల, జూన్ 13,మనం న్యూస్:ప్రముఖ వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ లిమిటెడ్ శనివారం టీటీడీకి రూ.31,72,532 విలువైన ట్రక్కును విరాళంగా అందించింది.

ఈ మేరకు ఆ సంస్థ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ శ్రీవారి ఆలయం ముందు వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి ట్రక్కు తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ట్రాన్స్ పోర్ట్ ఇన్ చార్జ్ జీఎం శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, తిరుమల డీఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటిస్తే దోమలను అరికట్టవచ్చు!




పూతలపట్టు జూన్ 13 మనం న్యూస్: ఇంటి పరిసర ప్రాంతాలులను పరిశుభ్రత పాటిస్తే దోమలను అరికట్టవచ్చునని పూతలపట్టు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారయం. బండపల్లి లో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా ప్రజలతో ర్యాలీ సేయించి వారికి మలేరియా రాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. వర్షకాలం లో దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని కావున ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల వ్యాప్తి నివారించ వొచ్చు అని తెలిపారు .అపుడు దోమలు పుట్టవని తెలిపారు ఇంటి పరిసరాలల్లో మురికి నీరు నిల్వ ఉండకుండ పాత టైర్లు, గాజు ముక్కలు, టెంకాయ చిప్పలు, లేకుండ సుడాలని అపుడు దోమలు పూర్తిగా నివారించ వచ్చు అన్నారు. తద్వారా విష జ్వరాలు రాకుండ నివారించ వొచ్చని ప్రజలకు తెలిపారు. సాయంత్రం సమయం లో ఇంటి కిటికీలు తలుపులు మూసి ఉంచాలని అపుడు బైట ఉన్న దోమలు లోపలికి రావని అపుడు కుట్టవని తెలిపారు. ఇంటి ఆవరణమునందు చెత్తాచెదార పడి ఉన్న వాటిని గ్రామ వీధులలో పంచాయతీ వారు ఏర్పాటు చేసిన ఆ చెత్త వెయ్యాలని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఇలాంటి వాటిని తప్పకుండా పాటించే చిన్న పిల్లలు పెద్దలకు ఎలాంటి రోగాలుగాని విష జ్వరాలు రాకుండా అరికట్ట వచ్చునన్నారు. దోమలను అరికట్టడం దోమలు మనుషులను కు ట్టకుండాచేయడం కూడా మన బాధ్యతని అది గుర్తించిప్రతి ఒక్కరు చెత్తాచెదారాలను, మురికి నీళ్లు , లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్త ప్రమీల ఆశ, కార్యకర్తలు నిత్య, రెడ్డెమ్మ ,గ్రామస్తులు పాల్గొన్నారు

## నిత్య అన్నదానానికి రూ. లక్ష 116 విరాళం!



పూతలపట్టు జూన్ 13 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి దేవస్థాన నిత్య అన్నదానకి1,00,116 రూపాయలు విరాళాన్నిదాత హరికృష్ణ కుటుంబ సభ్యులు ఆలయ సూపర్డెంట్ వాసు చేతుల మీదగా శనివారం చెక్కును అందించారు. ఆలయానికి విరాళం ఇచ్చిన దాత మచిలీపట్నంకు చెందినవారు. వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## కాణిపాకంలో పోటెత్తిన భక్తుల రద్దీ

పూతలపట్టు జూన్ 13 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామివారి దర్శనార్థమై శనివారంపోటెత్తిన భక్తులరద్దీ, రెండో శనివారం సెలవు దినం స్కూళ్లు ప్రారంభం కావడంతో క్యూ లైన్లో కిక్కరించిన భక్తులు, భక్తులకు తగిన సౌకర్యాలు ఆలయ అధికారులు. భక్తులకు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు రెండు గంటలసేపు క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులు అనంతరం స్వామివారిని దర్శనం చేసుకుని వెళ్లారు

## బి ఎల్ ఓ పై అవగాహన సదస్సు

- బంగారుపాళ్యం మండలంలోని ఎన్నికల అధికారి విజయలక్ష్మి వారి ఆధ్వర్యంలో...



బంగారు పాల్యం జూన్ 13 మనం న్యూస్. బంగారుపాలెం మండలంలోని జంబు వారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో బిఎల్ఓ పై చిత్తూరు ఎన్నికల అధికారి విజయలక్ష్మి. శనివారం బంగారుపాలెం మండలంలోని వ్యవసాయం. మామిడికాయల మార్కెట్ యాడ్ సమీపమున వీఆర్వో గోవిందయ్య . గ్రామస్తులు ప్రజలకు విఎల్ఓ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లోకి వెళ్లి ఓటు హక్కు పై ప్రతి ఒకరికి అవగాహన కల్పించే విధంగా చూడడమే విఆర్ఓ బాధ్యతని అన్నారు. అలాగే జంబు వారి పల్లి గ్రామ గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం ఓట్లు ఎన్ని ఉంది అని అవగాహన అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఓటు హక్కు వినియోచుకోకపోతే వారికి తెలియజేసి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడడమే అధికారుల బాధ్యతని అన్నారు. గ్రామపంచాయతీలో మొత్తం ఓట్లు విని 1570 ఓట్లు ఉన్నాయని వీఆర్వో గోవిందయ్య అధికారికి తెలిపారు. ఇక్కడ ఒక ప్రైవేట్ ఫ్యాక్టరీ గతంలో ఉండేది ఇప్పుడు అది కొన్ని కారణాలవల్ల మూసివేసారని కొంతమంది ఓటు హక్కు వినియోగదారులు ఎక్కడెక్కడో వెళ్లిపోయారని వీఆర్వో గోవిందయ్య. అధికారికి తెలిపారు. వీరిని కూడా వెతికి వారు ఎక్కడ ఉన్నారు తెలుసుకొని ఓటుకు ఉపయోగించుకునే విధంగా చూడవే విఆర్ఓ బాధ్యతని ఎన్నికలఅధికారి తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితోపాటుపలువు పాల్గొన్నారు.


## రాజనాల బండ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ ఆకస్మిక మృతి



చౌడేపల్లి జూన్ 13మనం న్యూస్:మండలంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనంలో ఉన్న రాజనాల బండ ఆలయ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ 25 ఆకస్మికంగా మృతి చెందారు తిరుపతిలోని ఆయన నివాసం వద్ద మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు కాగా మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది

## ఆపదలోని పేదలకు ఆపన్నహస్తం సిఎం సహాయ నిధి

- పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్.



కలికిరి జూన్ 13 మనం న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలోని పేదల పాలిట ఆపన్నహస్తమని పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 21 చెక్కులను పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాలకు అందజేశారు. కలికిరి మండలం, నగిరిపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు 21 చెక్కులకు గాను 20, లక్షల 13, వేల 365 రూపాయలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాల"అనారోగ్యాలు, ప్రమాదాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆసరాగా నిలుస్తోంది ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ బాధితులకు అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల కష్టాల్లో మేము అండగా ఉంటామనే భరోసా ను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్, టీడీపీ కలికిరి మండల పార్టీ అధ్యక్షులు ఎస్. కే షాబుద్దీన్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## రేపే డిగ్రీ కళాశాలల నూతన విద్యా సంవత్సరం ప్రారంభం



పుత్తూరు జూన్ 13 మనం న్యూస్: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు జూన్ నెల 15వ తేదీ సోమవారం నుండి ప్రారంభమవుతాయని డాక్టర్ బి. చంద్రమౌళి తెలిపారు..ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ సోమవారం నుండి ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలలకు నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని అన్నారు..సోమవారం నుండి డిగ్రీ కళాశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చి డిగ్రీలో ప్రవేశం పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు... ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు అధ్యాపకులు పరిసర ప్రాంతాల జూనియర్ కళాశాలలో మరియు గ్రామాలలో అధ్యాపకులను,విద్యార్థిని విద్యార్థులను కలిసి డిగ్రీలో ప్రవేశాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.. గోడపత్రికలను, కరపత్రికలను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు అందజేసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి లేబరేటరీ సౌకర్యాలు, మౌలిక వసతులు, డాక్టరేట్ అర్హతలు గల అధ్యాపకులు గురించి తెలిపి ఇంటర్ పాసయిన విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నారు..ఈ అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరయ్య, కన్వీనర్ టీ.నరసింహులు, డాక్టర్ వాణిశ్రీ, ఏ. నాగేశ్వరావు, డాక్టర్ జి.తిరుమలయ్య, డాక్టర్ పి. గాయత్రి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు

## పెరిగిన రైతుల ఆదరణ!

- మూడవ రోజు 10 వేల బాక్స్ లు అమ్మకాలు




సోమల జూన్ 13 మనం న్యూస్:సోమల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభించిన మూడు రోజులకే రైతుల ఆదరణ పెరిగింది. మూడవరోజు శనివారం మార్కెట్ కు వివిధ ప్రాంతాల నుంచి మొదటి రకం టమాటాలు 10 వేల బాక్స్ లు అమ్మకానికి వచ్చాయి. కాయలు నాణ్యంగా ఉండడంతో కొనుగోలు చేయడానికి వ్యాపారస్తులు పోటీపడ్డారు. కలికిరి కలకడ పలమనేరు మదనపల్లె పుంగనూరు మార్కెట్లకు దీటుగా మొదటి రకం టమాటాలు అత్యధికంగా 15 కిలోల బాక్స్ రూ. 400 లు ఇతర పలికినది. ఈ విక్రయాలను మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కరణం శ్రీనివాసులు ఉపాధ్యక్షుడు కూమార్ సోమల మాజీ ఎంపీటీసీ భర్త పిఎం మల్లికార్జునయ్య సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్ తెలుగు యువత అధ్యక్షుడు మహేంద్ర బాబు తదితరులు పర్యవేక్షించారు.

## బాలాజీ రైల్వే డివిజన్ ను ఏర్పాటు చేయండి

- దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్ కు కుప్పాల గిరిదర కుమార్ విజ్ఞప్తి

తిరుపతిటౌన్,జూన్ 13,మనం న్యూస్ :తిరుపతి కి వచ్చిన దక్శిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాతూర్ ని కలసి తిరుపతి ప్రాంతం లో బాలాజీ డివిజన్ ఏర్పాటు విషయమై బాలాజీ



రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ విజ్ఞప్తి చేశారు.రాయలసీమ అభవృద్ధికి యువత ఉద్యోగ అవకాశాలు కు డివిజన్ ఏర్పాటు అవసరమని విన్నవించారు. తిరుచానూరు మరియు చంద్రగిరి రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలని కోరారు.

విజయవాడ- గూడూరు ఇంటర్ సిటీ ఎక్స్ప్రెస్ ను తిరుపతి కి పొడిగించాలని కోరారు,తిరుపతి నుండి విశాఖ, మైసూర్ , కోయంబత్తూర్ , మదురై మరియు విజయవాడ -బెంగుళూరు మధ్య వందేభారత్ ట్రెయిన్ ను నడపాలని కోరారు, పాకాల లో ఎలక్ట్రిక్ లోకో షెడ్ ,జోనల్ సిబ్బంది ట్రైనింగ్ సెంటర్ మరియు పిట్ లైన్స్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యం వేణుగోపాల్ రెడ్డి,సూరినేని బుజ్జి బాబు నాయుడు,పుష్ప రాజ్,లోకనాథం,అనీల్,నాగేంద్ర కలసి

## సెప్టంబర్ నెల దర్శన కోటా విడుదల వివరాలు

తిరుమల, జూన్ 13, మనం న్యూస్: సెప్టంబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను జూన్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు.ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.22న ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్లైన్‌లో విడుదల చేయనుంది.23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదలఅంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.శ్రీవాణి దర్శన కోటా విడుదలశ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా...వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్లైన్‌లో విడుదల చేయనుంది.24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్లైన్‌లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల...తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్‌లో విడుదల చేస్తారు. వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది....

**తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల**

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్‌లో విడుదల చేస్తారు. వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది..

## ప్రపంచ రక్త దాతల దినోత్సవం రుయా ఆసుపత్రిలో నిర్వహించబడును



తిరుపతి, జూన్ 13, మనం న్యూస్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం, 2026 సందర్భంగా నా రక్తాన్ని క్రమం తప్పకుండా దానం చేస్తానని దీని ద్వారా ప్రతిజ్ఞ చేస్తున్నాను, అని అందరి ద్వారా ప్రతిజ్ఞ చేయించి రక్తదానం చేయించడానికి రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ బి మనోహర్ పులుపునిచ్చారు. భారతదేశంలో రక్తం యొక్క ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని, నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, సహోద్యోగులు మరియు ప్రజలలో క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా చేయు రక్తదానం యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పిస్తాను.దీనితో పాటు, ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు, ఎటువంటి వివక్షకు తావు లేకుండా రక్త దానం చేస్తానని కూడా నేను హామీ ఇస్తున్నాను అని అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రక్త నిధి సిబ్బంది, వైద్యులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ఐటీకి ధరణి ఎంపిక



రామచంద్రాపురం: మండలంలోని కేకేవీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ ధరణి ట్రిపుల్ఐటీ కి ఎంపికైనట్లు ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు పేర్కొన్నారు. శనివారం రామచంద్రాపురం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ నెన్నూరు గ్రామానికి చెందిన ధరణి ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 575 మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీ ఒంగోలుకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా ధరణిని కేకేవీ పురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎంఈఓలు, తోటి విద్యార్థులు అభినందించారు.

## ఎస్వీయూ స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ కొత్తపల్లి తిరుమకి బంగారు పతకం



పుత్తూరు జూన్ 13 మనం న్యూస్ :తిరుపతి శ్రీ వేంకటేశ్వర వి శ్వ వి ద్యా ల యం 63 నుంచి 68 వరకు నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకల్లో కార్వేటి నగర్ మండలం పాదిరికుప్పం క గ్రామానికి చెందిన కొత్తపల్లి దేశయ్య కుమార్తె డాక్టర్ కొత్తపల్లికి తిరుమల కీ హోం సైన్స్ విభాగంలో ఉత్తమ పరిశోధన చేసినందుకు గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ కొత్తపల్లి తిరుమల బంగారు పధకం అందుకున్నారు ఈమె అదే యూనివర్సిటీలో ఎం ఎస్ సి హోమ్ సైన్స్ చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం పొందినారు ఓకే యూనివర్సిటీ నుంచి రెండుసార్లు తమ ప్రతిభతో బంగారు పతకాలు సాధించడం ఎంతో గర్వకారణం అని కుటుంబ సభ్యులు ఆనంద వ్యక్తపరిచారు ఈ సందర్భంగా డాక్టర్ తిరుమలకి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.


## బూత్ ఇన్చార్జిలా నియామకంపై కోనేటి సుమన్ కసరత్తు.



సత్యవేడు, జూన్ 13,మనం న్యూస్టీ డీపీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చే దిశగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుమారుడు, నారాయణ వనం జెడ్పిటిసి సభ్యుడు కోనేటి సుమన్ అడుగులు వేస్తున్నారు. బూత్ లెవల్ ఇన్చార్జిల నియామకం కు సంబంధించి కోనేటి సుమన్ కు టిడిపి అధిష్టానం ప్రత్యేక బాధ్యతలు ఇచ్చిన విషయం తెలిసిందే. నియోజవర్గ పరిధిలోని 279 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి, నియోజవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో రెండు లక్షల పదహారువేల మంది ఓటర్లు ఉన్నారు. ఈ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి టిడిపి తరపున బూత్ ఇన్చార్జిలను నియమించే ప్రక్రియ పూర్తిగా కోనేటి సుమన్ కు అధిష్టానం అనూహ్యంగా అప్పగించింది. నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో స్థానిక నాయకత్వం అభిప్రాయాలు, సూచనలు సలహాలతో బూత్ ఇన్చార్జిల నియామకం చేసేందుకు సుమన్ అప్పుడే ప్రక్రియ మొదలు పెట్టారని సమాచారం. సుమన్ కి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులతో పరిచయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎవరికి ఏ రకంగా గుర్తింపు ఇవ్వాలో తనకు బాగా తెలుసునని, బూత్ ఇన్చార్జిల నియామకం కూడా అంత సులువైన పని కాదని, అన్ని కోణాల్లో ఆలోచించి నియామకం ఉంటుందని సుమన్ తెలిపారు.




## అధిక మాసం పూజలలో లక్ష్మీదేవి సమేత మహావిష్ణువు



సోమల జూన్ 13 ఆంధ్ర మనం:సోమల మండలం కందూరు బజారు వీధిలో వెలసి ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో లక్ష్మీదేవి సమేత మహావిష్ణువుల కు అధికమాసం పూజలు శనివారం చేయడం జరిగింది. అధికమాసంలో మహావిష్ణువును ప్రార్థిస్తే మామూలు రోజుల్లో చేసినంత ఫలితం కన్నా రెట్టింపు ఫలితం వస్తుంది. ఈ క్రమంలో ఆర్యవైశ్య మహిళలందరూ పూజలో పాల్గొని అంగరంగ వైభవంగా స్వామికి అభిషేకం విష్ణు సహస్రనామం గోవింద నామాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మాసాన్ని పురుషోత్తమ మాసం అని పిలుస్తారు. అలాగే 33 అనే సంఖ్య ఈ అధిక మాసంలో విశిష్టమైనది. అందుకని 33 నైవేద్యాలు స్వామికి సమర్పించడం జరిగింది. అలాగే నైవేద్యాలను మరియు పసుపు కుంకం జాకెట్టు వంటి ముత్తైదు తాంబూలం 33 మందికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్య: డాక్టర్ సుకుమార్



తిరుపతి జూన్ 13 మనం న్యూస్ : ఆరోగ్యమే మహాభాగ్యం మని అని శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎముకలు కీళ్లు నరాల వైద్య నిపుణులు డాక్టర్ బద్దుల సుకుమార్ తెలియజేశారు. శనివారం శ్రీ రాళ్లపల్లి రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవితంలో ఆరోగ్యం కోసం శ్రద్ధ తీసుకున్నప్పుడే వ్యాధులు భార్యల నుండి కాపాడుకోవచ్చు అన్నారు. అలాగే ప్రతిరోజు వ్యాయామంతో పాటు సమతుల్య ఆహారం తీసుకుంటే షుగర్, బీపీ, జబ్బుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు, ఫిజియోథెరపీ డాక్టర్ సునీత, సిబ్బంది సుజాత, మహేష్, ప్రవీణ్, బిందు, నీలిమ, శ్రీలత, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియపై బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన



చిన్నగొట్టిగల్లు జూన్ 13మనం న్యూస్:ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీ నుంచి క్షేత్రస్థాయిలో నిర్వహించనున్న సర్ ( ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంపై విస్తృత సమావేశం నిర్వహించారు శనివారం చిన్నగొట్టిగల్లు తహసీల్దార్ భాను ప్రసాద్ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లకు సర్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భాను ప్రసాద్ మాట్లాడుతూ "సర్" ప్రక్రియపై రాజకీయ పార్టీల ఏజెంట్లు అవగాహన పెంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సందేహాలు వస్తే బిఎల్వోలు, సూపర్వైజర్లు, ఎన్నికల అధికారులతో మాట్లాడి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. సర్ సర్వేలో భాగంగా ఓటర్లకు అందించే ఎన్యూమరేషన్ ఫారాలు, వాటిని ఎలా పూర్తి చేయాలి, ఫోటోలు వంటి అంశాల పైన అవగాహన కల్పించారు. బిఎల్వోలు అడిగే సమాచారం, తగిన ధ్రువీకరణ పత్రాలను అందించాలని కోరారు. రాజకీయ పార్టీలు సహకరిస్తే వందశాతం తప్పులు లేని ఓటర్ల జాబితాలో రూపొందించగలమని వివరించారు. క్షేత్రస్థాయి సర్వే, ఏజెంట్ల పాత్ర ను ఏఏస్వో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ ఐ జానకిరామ్ ధనంజయ్, ద్వారక రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలజీనగర్ డ్రైన్ వ్యవస్థ అస్తవ్యస్తం

- పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులు



తిరుమల, జూన్ 13, మనం న్యూస్:తిరుమలలో స్థానికులు నివసించే బాలాజీనగర్ పై టిటిడి ఇంజనీరింగ్ విభాగం నిర్లక్ష్యం వ్యవహార తీరు స్థానికుల్లో ఆగ్రహం కలిగిస్తుంది. గత రెండేళ్లుగా పలుపర్యాయలు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మూడవసత్రం నుండి వచ్చే మరుగు దొడ్ల నీరు మొత్తం ఇళ్లలోకి చేరింది. 16 నివాసాల్లో చేరడంతో స్థానికులు ఇళ్ళు వదిలి రోడ్లపైకి వచ్చేసారు. కంపు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇంజనీరింగ్ అధికారులకు నివాసగృహాల వెనుక మరమ్మత్తులు చేయాలని పలుమార్లు వినతులు ఇచ్చామని...ఒకసారి అధికారుల తీరుతో విసిగిపోయి తామే మరమ్మత్తులు చేసుకున్నా మురుగు నీరు రాత్రి సమయంలో ఇళ్లలోకి చేరిందన్నారు. టిటిడి ఆలయం చుట్టూ తమ నివాసాలు తీసుకుని భక్తులకోసం అభివృద్ధి చేయడం జరిగింది. తమను మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.తమను పట్టించుని డ్రైన్ వ్యవస్థ బాగుచేయకపోగా అప్పుడప్పుడు శుభ్రంచేసి వదిలేయడం శాశ్వత పరిష్కారం కాదన్నారు. తమకు సమస్యపరిష్కరించాలని కోరుతున్నారు.

## ఇసుక రవాణా పై పూడి గ్రామ రైతుల ఆగ్రహం.

- 25 ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న రైతులు.



తోట్టంబేడు, జూన్ 13,మనం న్యూస్: మండలంలోని పూడి గ్రామ పంట పొలాల్లో అక్రమంగా వెళుతున్న ఇసుక ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది.వరి పొలంలోకి దూసుకెళ్లి ట్రాక్టర్ పూర్తిగా తిరగబడటంతో పంటకు భారీగా నష్టం వాటిల్లింది.ఈ ఘటనతో ఆగ్రహించిన రైతులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై మండిపడ్డారు. పంట పొలాల మీదుగా ఇసుక ట్రాక్టర్లు తిప్పడం వల్ల ప్రతిరోజూ పంటలు నాశనం అవుతున్నాయని వాపోయారు. దీని ఫలితంగా శ్రీకాళహస్తి నుండి పూడి పెన్నలపాడుకు వెళ్ళు ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా నాశనమైంది. దీంతో సుమారు 25 ఇసుక ట్రాక్టర్లను అడ్డగించి పూడి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలోఉంచారు. పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని, పొలాల మీదుగా ఇసుక రవాణా ఆపాలని అధికారులను కోరారు. పంట చేతికొచ్చే సమయంలో పంటను నాశనం చేస్తున్నారని అయినా అధికారులు పట్టించుకోవడం లేద ని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# విజయోత్సవ సభను విజయవంతం

- ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు
- ప్రజల ఆదర ఆదరాభిమానాలే ఈ సభకు నిదర్శనం
- ప్రధాని నరేంద్ర మోడీ సహాయం మరువలేనిది: టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్

తిరుపతి ప్రెస్ క్లబ్ జూన్ 13 మనం న్యూస్ : విజయోత్సవ సభను విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకూ అందరికీ ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అభినందనలు టిడిపి ప్రెసిడెంట్ రా లోకేష్ బాబు తెలిపారని టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. నరసింహ యాదవ్ అన్నారు .

ఎన్ డి ఏ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బీజేపీ అధ్యక్షులు మాధవ్,టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్,ఈ రెండు సంవత్సరాల పాలన సభకు విచ్చేసిన నాయకులకు,పార్టీ కార్యకర్తలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎప్పుడు జరగని విధంగా సభ భారీ ఎత్తున విజయం సాధించిందని, ప్రజలఆదరభిమానాలే ఈ సభ విజయానికి నిదర్శనమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్రయాదవ కార్పొరేషన్ చైర్మన్, గొల్ల నరసింహ యాదవ్ అన్నారు.శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు సంవత్సరాల కూటమి పాలన ప్రజల నమ్మకానికి,రాష్ట్ర అభివృద్ధికి,పేదల సంక్షేమానికి అద్దం పడుతుందని అన్నారు. గత పాలకుల విధ్వంసం నుండి,వెంటిలేటర్ మీద ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను, వ్యవస్థలను ఎన్డీఏ ప్రభుత్వం పట్టాలెక్కించిందని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 65 కోట్లకు పైగా నిధులను లబ్ధిదారులకు నేరుగా అందించామని,శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని అన్నారు . అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఏడాదికి 20వేలు పెట్టుబడి సహాయం అందిస్తూ,ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నిధులు జమ చేస్తున్నామనితెలిపారు. నిరుద్యోగుల కల సహకారం చేస్తూ ఉపాధి కల్పన ద్వారా మెగా డీఎస్సీ నిర్వహించి, 15941 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి,5757 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి పక్రియను ముమ్మరం చేశామని,ఉద్యోగులకు పాత బకాయిలు 21 కోట్లమేర క్లియర్ చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సహకారంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సంస్కరణల వలన పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచామని పేర్కొన్నారు. పుట్టపర్తి లో ఫిఫ్త్ జనరేషన్ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్ట్ కు కేవలం 36 రోజుల్లోనే అనుమతులు ఇచ్చామని తెలిపారు.తిరుపతిలో రాయల్ ఎన్ఫీల్డ్ యూనిట్, కర్నూల్ లో గోల్డ్ మైనింగ్ రాబోతున్నాయని,



వైజాగ్ లో ఇప్పటికే గూగుల్ కాగ్నిజెంట్ టిసిఎస్ వంటి దిగ్గజా ఐటీ కంపెనీలు విస్తరిస్తున్నాయి అన్నారు. అమరావతిని క్వాంటం వ్యాలీగా మారుస్తున్నామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధానిని,పోలవరం ప్రాజెక్టు,వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి కీలక అంశాల్లో రాష్ట్రానికి అండగా నిలిచిందని చెప్పారు.కుప్పం ప్రజల కళ అయిన హంద్రీనీవా ప్రాజెక్టును వంద రోజుల్లో పూర్తి చేశామని,త్వరలోనే శ్రీశైలం డ్యాం ను తిరుపతి సమీపంలోని కళ్యాణ్ డ్యామ్ తో అనుసంధానం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,బిజెపి నేతల సమన్వయంతో కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగా నడుస్తుందని, మేము పాలకులం కాదు ప్రజల సేవకులం గా పరిపాలన చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలపడమే ఎన్డీఏ కూటమి ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఎవరి మత సాంప్రదాయాలను వారు గౌరవించే విధంగా ప్రజలందరూ మత సాంప్రదాయాన్ని ఆచరించాలని కోరారు. తిరుపతిలో జరిగిన సభకు సుమారు 50 నుండి 60 వేలమంది ప్రజలు,లబ్ధిదారులు స్వచ్ఛందంగా తరలి రావడమే ప్రభుత్వ పాలన పై ప్రజలకు ఉన్న నమ్మకం అని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని తెలిపారు.

# కుప్పంలో డాక్టర్లు ప్రీమియర్ లీగ్ డి పి ఎల్

- ఘనంగా14ఎడిషన్ కళాశాల ప్రాంగణంలోఉత్సాహభరితంగా మరియుక్రీడాస్ఫూర్తి



కుప్పం జూన్13మనం న్యూస్:కు ప్పంపీఈఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ , కుప్పంలో డాక్టర్స్ప్రీమియర్ లీగ్ డి పి ఎల్ 14వ ఎడిషన్ కళాశాల ప్రాంగణంలో ఉత్సాహభరితంగా మరియుక్రీడాస్ఫూర్తితో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవకార్యక్రమాన్ని పీఈఎంఎస్ఆర్డీన్మరియు ప్రిన్సిపాల్ డా. హెచ్.ఆర్.కృష్ణారావుఅధికారికంగా ప్రారంభించారుఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) డా. టి. అనిల్ కుమార్, వివిధ విభాగాధిపతులుహెచ్ ఓ డి అధ్యాపకులు, వైద్యులు, పీజీ విద్యార్థులు, ఇంటర్న్ మరియు సిబ్బందిపాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన డా. హెచ్. ఆర్. కృష్ణారావు, వైద్య వృత్తిలో ఉన్నవారికి శారీరకదృఢత్వం, మానసిక ఆరోగ్యం మరియు వృత్తి-వ్యక్తిగత జీవితాల మధ్య సమతుల్యతనుకాపాడుకోవడంలో క్రీడలు మరియు వినోద కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ వంటి కార్యక్రమాలు వైద్యులు మరియు అధ్యాపకుల మధ్య జట్టుస్ఫూర్తి,క్రమశిక్షణ, ఐక్యత మరియు పరస్పర స్నేహభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్రపోషిస్తాయని, అలాగే ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని ప్రోత్సహిస్తాయని ఆయన తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) డా. టి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అన్ని విభాగాలకు చెందినసభ్యులు చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు. క్రీడాకార్యక్రమాలు వృత్తిపరమైనఒత్తిడిని తగ్గించడమే కాకుండా, వైద్య నిపుణుల మధ్య పరస్పర సంబంధాలను బలోపేతంచేయడంతో పాటు జట్టుస్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ డి పి ఎల్ 14వ ఎడిషన్ వైద్య నిపుణులలో క్రీడాస్ఫూర్తి, జట్టుగా పనిచేసేతత్వం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నారు. ఈటోర్నమెంట్లో వివిధ విభాగాల నుంచి ఉత్సాహపూర్వక పాల్గొనడం ఉంటుందని, తద్వారాఐక్యత, ఉత్సాహం మరియు పరస్పర ప్రోత్సాహంతో కూడిన వాతావరణం నెలకొంటుందనినిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథులకు ఆత్మీయ స్వాగతంతో ప్రారంభమై, అనంతరంలీగ్ను అధికారికంగా ప్రారంభించారు. పాల్గొనే జట్లు అపార ఉత్సాహం మరియు ఆసక్తిని వ్యక్తంచేస్తూ, వైద్యులు మరియు అధ్యాపకుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతంచేయడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే క్రీడా పోటీల శ్రేణికి శ్రీకారంచుట్టాయి.- పీఈఎంఎస్ఆర్ యాజమాన్యం, డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ డి పి ఎల్ 14వ ఎడిషన్ ఘనవిజయం సాధిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమం వైద్య వృత్తి బాధ్యతలుమరియు వ్యక్తిగత ఆరోగ్యం మధ్య సమతుల్యతను కొనసాగించేందుకు వైద్య సమాజానికిస్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొంది.అన్ని జట్లకు విజయవంతమైన, ఉత్సాహభరితమైన మరియు క్రీడాస్ఫూర్తితో కూడినటోర్నమెంట్ జరగాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.

# స్విమ్స్ లో "నిరంతర వైద్య విద్యా కార్యక్రమం"





తిరుపతి జూన్ 13 మనం న్యూస్:శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) అనస్థీషియాలజి క్రిటికల్ కేర్ విభాగం ఆధ్వర్యంలో శనివారం శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎం.ఇ) నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా|| రామ్ తెలియజేశారు.స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా|| ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ చెన్నై నుండి విచ్చేసిన డా|| రవి క్రిష్ణ కళత్తూర్ అనస్థీషియాలజి క్రిటికల్ కేర్ విభాగాలను ఉద్దేశించి వారి అనుభవాలను, నైపుణ్యాలను వైద్య విద్యార్థినీలకు వివరిస్తారని, విద్యార్థులు మెరుగైన చికిత్స అందించడంలో ఈ సి.యం.ఇ ఎంతగానో ఉపయోగకరంగా వుంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వైద్యులు తమ వృత్తిపరమైన అభివృద్ధిని కొనసాగించవచ్చునని తెలిపారు.ముఖ్య అతిధిగా సీనియర్ కన్సల్టెంట్ అనస్థీషియా పెయిన్, మెడిసిన్, ఫౌండర్, సి.ఇ.ఓ. ట్రిడెంట్ పెయిన్ క్లినిక్స్ చెన్నై నుండి విచ్చేసిన డా|| రవి క్రిష్ణ కళత్తూర్ గారు ఇంటర్వెన్షనల్ పెయిన్ మేనేజ్మెంట్ అనే అంశంపై వివరిస్తూ వైద్యశాస్త్రంలో ఇది ఒక ప్రత్యేక విభాగం అని. ఇది పెద్ద శస్త్రచికిత్స అవసరం లేకుండా, నొప్పి సంకేతాలను వాటి మూలంవద్దనే అడ్డుకోవడానికి, టార్గెటెడ్ ఇంజెక్షన్లు లేదా నర్వ్ బ్లాక్ ల వంటి అతి తక్కువ హాని కలిగించే విధానాలను ఉపయోగించి దీర్ఘకాలిక నొప్పిని నిర్ధారించి, చికిత్స చేస్తుందని తెలిపారు. దీర్ఘకాలిక నొప్పికి చికిత్స విధానాలు గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమానికి చెన్నై నుండి విచ్చేసిన డాక్టర్. రవి కృష్ణ, యూ.ఎస్. ఎ నుండి డాక్టర్. శ్రీనివాస్ చిరువూరి గార్లను స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాక్టర్. ఆర్ వి కుమార్, కంట్రోలర్ ఎగ్జామినేషన్స్ డాక్టర్. శిల్పాకడియాల శాలవతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్.హరికృష్ణ, డాక్టర్. ప్రాణబంధు దాస్, డాక్టర్. మనోజ్ కృష్ణ, అనస్థీషియాలజి, క్రిటికల్ కేర్ విభాగం వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోవిందనామ స్మరణల మధ్య వైభవోపేతంగా శ్రీ వేణుగోపాలస్వామివారి రథోత్సవం

కార్వేటి నగరం. మనం న్యూస్. జూన్ 13.రుక్మిణి–సత్యభామ సమేతుడై భక్తులను అనుగ్రహించిన గోకులానందుడుకార్వేటినగరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం నిర్వహించిన రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణలు, మంగళ వాద్యాలు, భజన బృందాల కీర్తనల మధ్య స్వామివారు దివ్య రథాన్ని అధిష్టించి గ్రామ వీధుల్లో విహరించి భక్తులకు మంగళ దర్శనం ప్రసాదించారు.ఉదయం 7.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవంలో భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగగా, అడుగడుగునా కర్పూర హారతులతో స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజనలతో గ్రామమంతా ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడింది. రథం యథాస్థానానికి చేరుకున్న అనంతరం వేదపారాయణం, ప్రబంధ పఠనం, శాత్తుమొర, హారతి కార్యక్రమాలు నిర్వహించారు.రథోత్సవం చాటిచెప్పే ఆత్మతత్త్వ సందేశంవేదాంత దృష్టిలో ఆత్మనే రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలు గుర్రాలు, విషయాలు వీధులుగా భావిస్తారు. ఈ రథోత్సవం ద్వారా శరీరానికి అతీతమైన ఆత్మస్వరూపాన్ని గ్రహించి ఆత్మానాత్మ వివేకాన్ని పెంపొందించుకోవాలనే గొప్ప తాత్త్విక సందేశాన్ని స్వామివారు భక్తులకు అందిస్తున్నారు.

సాయంత్రం అశ్వవాహన సేవ

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 7 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారి అశ్వవాహన సేవ భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ చెంగల్రాయులు, ఆలయ అధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.జూన్ 14న చక్రస్నానం – ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాల ముగింపుబ్రహ్మోత్సవాల చివరి రోజైన జూన్ 14 ఆదివారం ఉదయం 7.30 నుంచి 9.45 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు ధ్వజావరోహణం జరగడంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.



## ప్రజాధర్బార్ లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

శ్రీకాళహస్తి, జూన్ 13,మనం న్యూస్. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శనివారం వారి కార్యాలయం లో ప్రజా దర్బార్ ( గ్రీవెన్స్ ) నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలనుంచి వచ్చిన వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సకాలంలో అందించడమే ప్రధాన లక్ష్యం అన్నారు.అందులో భాగంగానే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

